# కథ పేరేమిటి?

నారిగా ఢీరోజు నక్కను దొక్కొ చ్చేడురా?

మళ్ళీ బయశే పడింది ముక్క అసూయగా అన్నాడు సుబ్బడు!

"మరి రోజూ పోగొట్టుకుంటూనే వున్నానుగదరా" రూపాయ కాగితాల జాత్రంగా గోనె క్రిందకుతోస్తూ చెప్పేడు నారిగాడు.

ఆ డబ్బువంక ఆశగా... ఈర్ష్యగా జూచే రామిగాడు ముక్కలు గళిపి పందెం వేయరా అన్నాడు బుబ్బడు.

"బయట-30"

"లోపల-50"

"సై"

"కొట్టు"

"నాదేలేరా"

"పోరా వరుస నాదే గదరా"

"నారిగా అన్నీనీయే అనకురా... అక్కసుగా అన్నాడు రామిగాడు

"ఒరేయ్! చేయితిరిగిందిరా, తల్లి చల్లగ జూసింది... చూస్కో నా తడాఖా..."

అప్పటికే నాలుగైదు సారులు గెలుచుకున్న నారిగా డాయాసంగా రొప్పుతూనే ముక్కలేస్తున్నాడు ప్రతి ముక్కను పరిశీలనగాఆత్రంగా చూస్తూ న్నారు చుట్టుపున్నవారు.

ఊరుకు దూరంగావున్న ప్రదేశాని కిద్దరు పోలీలు మామూలు వసూలు కోసం సైకెళ్ళేసు కోచ్చేరు.

ఈ సారికూడా నారిగాడిదె విజయ మైంది!!

జేబులో డబ్బులైపోయిన కొందరు పైపంచ దులుపుకుని భుజానేసుకొని లేచేరు.

"ఒరే యేసేబూ... వట్టిచేతులతో యింటిల్తా"రా యింద యీ అయిదు రూపాయలు తీసికెళ్ళు... ఒరెరె దొంగనాయాల మళ్ళీ అడేవ్ అది కూడా కాజేత్తాను... మన చక్రం తిరుగుతుం దియాల" నవ్వుతూ అందించేడు నారిగాడు. యేసేబు కళ్ళలోని పల్చటి తడి ఎవరికీ కనిపించనీయకుండా కృతజ్ఞతగా నారిగాడి వంక జూసి పోయాడు!

పోతున్న యేసేబు వంక కోరగా జూచేడు రామిగాడు

సుబ్బడు కళ్ళూ రామిగాడి కళ్ళూ ఒక్క- క్షణం కలుసుకొన్నాయి....!

దూరంగా రైలుకూత వినిపిస్తుంది.

సంధ్య చీకట్లు అలముకొన్నాయి.

భార్యా బిడ్డల్ని తలచుకొంటూ నెత్తిన చెంగువేసుకొని అందరూ యిళ్ళకు చేరురుతున్నారు.

"ఏరా సుబ్బా... మామూలియి వెళ్ళాలి..." బ్రతిమాలు తున్నట్లన్నాడు పోలీస్.

"యియ్యాల నాదగ్గరే మున్నాయ్...లు!

ఎయ్యిరూపాయలుకాజేసిండే నారిగాడు అణ్ణడుగు... తన సహజ భాష తో అన్నాడు సుబ్బడు!

"ఇదుగో పోలీస్ సారూ...యియ్యాల నాపెళ్లం పుట్టింటినుంచి నాకో కూతుర్ని యెత్తుండాది... అందుకే నాకింత లచ్చి వచ్చింది....తీసుకోండి చెరో అయిదురూపాయలు ... సంతోషంగా దానంచేశాడు నారిగాడు.

ఆ నలిగిన నోట్లవంగ క్రూరంగా జూచేడు సుబ్బడు.

మళ్ళీ ముక్కలు కలుపుతున్నాడు రామిగాడు'

"అరె! చీకటి పడిందిరా... గుడెసెకు చేరాలి॥

గోనెక్రింద డబ్బు పైపంచలో మూటగట్టుకుంటూ అన్నాడు నారిగాడు. నా భార్యవత్తుంది,

"తుప్... దొంగనాయాలా... అన్ని కాజేసెళ్ళుదామను కున్నావా యీ యాటకూడా ఆడు..." బీడి చివర కొరికి కసిగా అన్నాడు సుబ్బడు

"ఒరే! ఆటకి దడిసే జల్మగాదురా మంది. పిక్కలుంటే రాయ్ మరి... అభిమానంతో మళ్ళీ చతికిలబడ్డాడు నారిగాడు

పోలీసులు సైకిళ్ళెక్కి... మెల్లగా త్రొక్కుకుంటూ సాగిపోయేరు.

వీళ్ళ ఆటచూస్తున్న అప్పన్నగూడా పైకి లేచేడు. ప్రొద్దుకుంకటంతో

ఏరా అప్పన్నా... నువ్వులేచేవా నారిగాడడిగేడు.

"పొద్దోయిందిబా చింతతోపులో గుండా వెళ్ళాలి"

"కూసో రా... కల్సెల్దాం..."

"డబ్బులేకుండా ఊరికే కూకుంటే ఏ వొత్తదోయ్...

వెలనీయ్... ఈసడింపుగా అన్నాడు రామిగాడు

పాపం! ఉసూరుమంటూ సాగిపోతున్నఅప్పన్నను పిలిచి అయిదురూపా

యల నోటిచ్చేడు నారిగాడు. ఒరే అప్పన్నా అ రంగమ్మ దగ్గర కెళ్ళు ఓ చుక్కేసుకో... యాదొంగనాయాళ్ళు దగ్గరున్న పిక్కలు కాజేసి నేను వత్తాను... ఈళ్ళటు రైలుకట్టమీదుగా ఎళ్లారుగందా! చింత తోపులోగుండా తోడుగా ఎళ్దాముండు... అబ్యర్థిస్తున్నట్లు న్నాడు నారిగాడు:

గుటక లేస్తూ గుడిసె చేరుకున్నాడు అప్పన్న.

ఎందుకురా యిన్నాటలు... ఇంక ముక్కలుకూడా కనపడవు ... మీ దగ్గరున్నదంతా పెట్టండి. గెలిస్తే మీదె గందా. నవ్వుతూ అన్నాడు నారిగాడు.

సరే కానీరా... సుబ్బడు

చిల్లరంతా తీసి పైన పెట్టేడురామిగాడు.

ఒర్నీ... ఉన్నదంతా యింతేనా... ఏం బడాయి పోయిన్రారా నా యాల్లి నవ్వుకుంటూ పేకలి పేడు నారిగాడు.

కోయ్

లిప్పు

ఆసు

నాదే లేరా...

ముక్కలెయిరా తెలుస్తుంది,

నారిగాడిచేయి యంత్రంలా తిరుగుతుంది. ఆసు, లోపలే పడింది

ఫెళ్ళున నవ్వాడు నారిగాడు

దొంగ నాయాల్లారా చెబితేయింటారా నేనే గెలిచేను చూడండిమరి... సర్లే!

ఆ చిల్లర మీరే ఉంచుకోండి...

రూపాయికాగితాల మూట భుజాన వేసుకొని గోనె పట్టు ఒకసారి దులిపి పక్కన బడేసి వస్తాన్రా వాళ్ళతో జెప్పి నడక సాగించేడు తోపు దగ్గరగా వెలితే రంగమ్మ దగ్గర ఒక చుక్కేసు కుని అప్పన్నను దీసుకునింటికెళ్ళవచ్చు... యిది నారిగాడి ధ్యేయం

ఓ తీతువు పిట్ట వికృతంగా అరిచింది

రామిగాడు, సుబ్బడు, వెంట బడ్డారు

ఎక్కడికిరా యిటొత్తున్నారు?

అనుమానంగా అడిగేడు నారిగాడు.

ఆ మూటక్కడ బెట్టరా! లుంగీ బిగించుకుంటూ అధికారంగా అన్నాడు రామిగాడు

యాందిరా సుబ్బా రామిగాడి దైర్యం. కొంచెం కోపంగా... కాస్త భయంగా అడిగేడు నారిగాడు

పేణాలు గావాలంటే నోరుమూసుకు నా రూపాయల మూటిలాతే బొడ్డులోనున్న వంకీ కత్తిని బయటకు లాగేడు సుబ్బడు

పరిస్థితి గ్రహించేడు నారిగాడు

వాళ్ళిద్దరు! ఒనొక్కడు...!! లాభం లేదు!!

సుబ్బణ్ణి బలంగా కడుపులో తన్ని తరుగు ప్రారంభించేడు!

వెంటపడ్డాడు రామిగాడు వాడి దగ్గరున్న పిడి కత్తిని బలంగా విసిరేడు

నారిగాడి కుడికాలు పిక్క తెగింది!

కండ ఊడి కిందపడింది...!

రక్తంగారుతుంది...!

కూల బడ్డాడు!

రామిగాడు మళ్ళీ ఎనకెళ్ళి సుబ్బణ్ణి లేపు కొచ్చేడు...!!

మరో పాతిక గజాలు పరుగెత్తి రంగమ్మ గుడిసొస్తుంది...

అక్క డప్పన్నతోబాటు మరెవరైనా ఉండకపోరు!

లేని శక్తినికూడ దీసుకొని మూటను చేతికి బలంగా జుట్టుకొని మళ్ళీ పరుగుప్రారంభి చేడు. నారిగాడు

(తరువాయి 17వ పుట)


శ్రీ బాలాజీ వైద్యశాల

డా॥ పి. కుమారస్వామి దేవర

ట్రావెలర్స్ బంగళారోడ్ ఫోన్: 5 5 1, తెనాలి (ఎ పి)

బ్రాంచి: 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17

దీర్ఘ రోగులకు ఉత్తమ సిద్ధ వైద్యము



నూతన ప్రయోగం. అంగము చిన్నదగుట సంభోగకాలమందు అకస్మాత్తుగా కృశించుట శుక్ల నష్టము, నపుంసకత్వము, ఒక డోస్‌తో ఎన్నాడూ కనివిని ఎరుగనంత వీర్యస్తంభన కల్గి హాయినిచ్చును. అసంతృప్తి చెందు స్త్రీ, పురుషులు వాడతగినది (స్వప్నస్థులు) ఉబ్బసము, (దమ్ము) కుష్టు, బొల్లి చర్మ వ్యాధులు కడుపులో నొప్పి, చెవుడు. పోస్టుద్వారా గ్యారంటీ చికిత్స చేయబడును

## కథ పేరేమిటి?

(8వ పుట నుండి)

ఈ సారి సుబ్బడు వంటకత్తి విసిరేడు!

నారిగాడి ఎడమచేయి తెగి క్రింద పడింది.

పదిగజాలల్లో పోలీసులిద్దరు.

త్రాగడానికి కాబోలక్కడాగేరు.

నారిగాడికి ప్రాణం లేచొచ్చింది...

ఒక్కచేయి నూపుకుంటూ కుంటు కుంటూ వాళ్ళను జేరేడు.

సుబ్బడు రామిగాడుకూడా కలిసేరు

ఆ ఒక్క చేత్తోనే పోలీసుల కాళ్ళపై బడి బావురుమన్నాడు నారిగాడు!!

ఇదిగో పట్నం యిక్కడి కారు మైళ్ళు పెళ్ళాంబిడ్డలు గావాలంటే పారిపోండి...!! పోలీసుల నుద్దేశించి కత్తి ఝళిపించేడు సుబ్బడు.

ఒక్క ఉదుటున సైకిల్సెక్కి పారిపోయారాయిద్దరు రక్షక భటులు.

అప్పన్నా...! గావుకేక బెట్టాడు నారిగాడు!

వాడు అయిదు రూపాయలకి త్రాగినట్లున్నాడు... స్పృహలేదు !!

రంగమ్మ బయటికొచ్చింది!

అప్పటికే నారిగాడి తలతెగి క్రింద పడింది!

రంగమ్మ భయంతో తెలివిదప్పి క్రింద పడింది!

కోపం తీరని సుబ్బడు కడుపులో వంకికత్తి గ్రుచ్చి చీల్చేడు...!

రామిగాడు కుంటున్నట్లుగా మిగిలిన చేయిని ఖండించేడు.

రూపాయల మూటంతా రక్తంతో తడిసిపోయింది

నరమాంసం తింటున్న రాక్షసుని సంతోషంలా... నవ్వుకున్నారిద్దరు...!

ఒరే! సుబ్బా ఊళ్ళపేటలో కెళ్లే దారిలో ఈ శవం ఉండటం మంచిది గాదు! మూటగట్టికెళ్ళి రైలుక్రిందపారేద్దాం!! రామిగాడు దివ్యమైన సలహా నచ్చింది సుబ్బిగాడికి. కట్టుకున్న గళ్ళ లుంగీ లాగి నారిగాడి శవాన్ని.. ముక్కలన్నీ ఏరి మూట గట్టేరు. తొందరలో మొదట సుబ్బడు నరికినచేయని మరిచిపోయేరు. ఆమూటను రైలు పట్టాల మీదకు చేర్చేరు.

దూరంగా రైలుకూత వినిపిస్తుంది!

సుబ్బడు మూటగట్టిన లుంగీ విప్పుకోడానికి ప్రయత్నిస్తున్నాడు బరువెక్కువవడం వలన ముడి బిగుసుకుపోయింది!

సుబ్బడిలో కంగారెక్కువౌతోంది...!

రామిగాడులో దుర్బుద్ధి పుట్టింది.

రూపాయల మూటతో తోపు వైపు పరుగెత్తేడు...!!

శ్రీ రాఘవేంద్ర యోగీశ్వరులు
శ్రీ యోగాశ్రమము పెదవాల్తేరు విశాఖపట్టణము వారి యోగవ్యాయామ.
'ఆరోగ్యశాస్త్రము' వెల రు. 5-0-0లు.
'గాలియాత పరామర్శ' వెల రు 5-0-0 లు.
పుస్తకరాజములు ఈ క్రిందివారివద్ద లభించును
ఉదయా ప్రింటర్స్
సుల్తాన్ బజార్,
హైదరాబాద్.

ఆ గుబురుగానున్న చింత చెట్లతోటలో ఎటో తప్పుకొని... ఆ రూపాయలన్నీ అతడే స్వంతం జేసుకోవాలని రామిగాడి ప్లాను...!

తోటలో మిగిలిన చేయి నోట కరుచుక పోతున్న ఓ ఊరకుక్క అప్పుడే జంక్షన్‌లో బస్ దిగి... తనగుడిసెకు పోతున్న నారిగాడి భార్య లక్ష్మి కళ్ళల్లోపడింది——!

ఒక్కక్షణం భయపడ్డా... ఆ చెయ్యి మీద పచ్చబొట్టు అక్షరాలను కూడ బలుక్కొన... గుర్తు బట్టి కూలిపోయింది!!... నా... రి... గా... అంటూ చంకలోని పిల్ల జారిపోయింది.

తెలివి తెచ్చుకున్న రంగమ్మ... జరిగిన ఉదంతాన్ని పోలీసులకు తెలియజేసే ఉద్దేశంతో అప్పన్నను దీసుకొని పోలీస్ స్టేషనుకు బయలు దేరింది...

రామిగాడిని, సుబ్బిగాడిని పోలీసులు పట్టుకున్నారు!!... తెల్లవారి మళ్ళీ వాళ్ళిద్దరూ పేకాడ్డానికి నిర్ణీత స్థలానికొచ్చేరు.

అయితే...!!

రెండవరోజునే రంగమ్మ నెవరో చంపేరు!!

సాక్ష్యంలేదని కేసు కొట్టివేయబడింది!!

ఇదీ మన దేశం !

—సమాప్తం—

| |
|---|
| కథ పేరు.................. |
| నిర్ణయించువారి పేరు........... |
| చిరునామా.................. |